బీఆర్ఎస్‌హా ్యట్రిక్ పక్కా..

- ప్రజలే పథకాలను చెబుతున్నరు
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి
- ఎన్నికల ప్రచారంలో సింగిరెడ్డి వాసంతి

జగత్‌పల్లిలో మహిళలతో మాట్లాడుతున్న సింగిరెడ్డి వాసంతి

బిడ్డా గెలుపు కారుదే అంటూ సింగిరెడ్డి వాసంతికి చెబుతున్న వృద్ధుడు

పెద్దమందడి, అక్టోబర్ 29: రాష్ట్ర ప్రజల మద్దతుతో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. ఆదివారం మండలంలోని జగత్‌పల్లిలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా గ్రామ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల కష్టనష్టాలు తెలిసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని.. అందుకు ప్రజాసంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపారన్నారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిలో గడియారం ముళ్లులాగా నిరంతరం శ్రమించి కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి మీ కండ్ల ముందు పెట్టారన్నారు. భవిష్యత్‌తరాలకు ఉపయోగపడే విధంగా ఎన్నో విద్యాసంస్థలను వనపర్తికి తీసుకొచ్చారన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గాల సరసన వనపర్తి నియోజకవర్గాన్ని నిలపాలన్నదే మంత్రి నిరంజన్‌రెడ్డి తపన అని.. అందుకోసం మీరంతా మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

బొట్టుపెట్టి మహిళల స్వాగతం

మండలంలోని జగత్‌పల్లిలో మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లగా.. గ్రామంలోని మహిళలు బొట్టుపెడుతూ తమ ఇండ్లకు స్వాగతం పలికారు. మేమంతా మీవెంటే ఉంటామని సింగిరెడ్డి వాసంతికి మహిళలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

బిడ్డా గెలుపు కారుదే..

జగత్‌పల్లిలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి చెందిన ఓ తాతను సింగిరెడ్డి వాసంతి అప్యాయంగా పలకరించారు. తాత సింగిరెడ్డి వాసంతి చేతిలో చెయ్యివేసి బిడ్డా గెలుపు కారుదే.. ఈడ నిరంజన్‌రెడ్డి గెలిచి వస్తడు.. మేమంతా ఉన్నామని తాత చెప్పారు. దీంతో అక్కడున్న నాయకులు, కార్యకర్తలు జై బీఆర్ఎస్, జై నిరంజన్‌రెడ్డి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేణుయాదవ్, మండల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కృపానందంగౌడ్, బాలస్వామినాయుడు, సుఖేందర్‌రెడ్డి, సర్పంచ్ అనంతమ్మ, ఎంపీటీసీ కుర్మయ్య, ఉపసర్పంచ్ లత, పద్మ, వెంకటేశ్వరమ్మ, గ్రామాధ్యక్షుడు కొండన్నయాదవ్, మద్దిలేటి, విష్ణు, రాములు, చిన్నరాములు, దత్తూ ల్‌రెడ్డి, రాజు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు ఉన్నారు.

తిప్పాయిపల్లెలో పల్లెనిద్ర

పెబ్బేరు, అక్టోబర్ 29: వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి సింగిరెడ్డి వాసంతి విజ్ఞప్తి చేశారు. ఆదివారం రాత్రి పెబ్బేరు మండలం తిప్పాయిపల్లెలో పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, సర్పంచ్ రమాదేవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలి

- నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పమోద్‌రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 29: గడిచిన తొమ్మిదన్నర ఏండ్లలో మంత్రి నిరంజన్‌రెడ్డి ఎవరూ ఊహించనంత అభివృద్ధిని మీముందు ఉంచాడని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ, రోడ్డుమార్గంలోని ప్రతి వ్యాపార దుకాణాన్ని సందర్శించి మంత్రి చేసిన అభివృద్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2014లో స్వల్ప ఓట్ల తేడా ఓడినా తన ప్రజలను, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వెనకబాటుతనం కనిపించొద్దన్న ఆలోచనతో సీఎం కేసీఆర్‌ను ఒప్పించి వనపర్తిని జిల్లాగా సాధించుకొని వచ్చారన్నారు. 2018 ఎన్నికల్లో ప్రజలకు ఆయనకు పెద్ద మెజార్టీనీ అందించి సీఎం ఆశీస్సులతో వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణాస్వీకారం చేసి జిల్లాను అభివృద్ధి పథంలో పరుగెత్తించారు. అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మరోసారి మంత్రి నిరంజన్‌రెడ్డికి భారీ మెజార్టీ అందించాలని కోరారు. కొంతసేపు మార్గమధ్యలో చెరుకు బండి వద్ద ఆగి చెరుకు రసం తీశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బండారు కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, నాయకులు డేనియల్, నారాయణదాస్‌కిట్టు, మందరాము, సంతోష్‌కుమార్‌యాదవ్, రాము, భరత్, శివ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌గంజ్ మార్కెట్ మార్గంలో ప్రచారం చేస్తున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి

సీఎం కేసీఆర్ సర్కార్‌లో విప్లవాత్మక మార్పులు

- అన్నివర్గాలను ఆదుకుంటున్న బీఆర్ఎస్ సర్కార్‌ను ఆదరించాలి
- అభివృద్ధి చేసిన మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

గోపాల్‌పేట, అక్టోబర్ 29: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ సర్కార్‌లో పలు రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయని, తద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 76ఏండ్ల స్వతంత్ర భారతావని చరిత్రలో వనపర్తి నియోజకవర్గంలో తొమ్మిదిన్నరేండ్లలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఒక రికార్డు అని కొనియాడారు. వనపర్తి నియోజకవర్గంలో మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ రూ.2.80కోట్లతో పెబ్బేరు రోడ్‌లో వే సైడ్ మార్కెట్, రూ.39 కోట్లతో సమీకృత మార్కెట్ (వనపర్తి వ్యవసాయ మార్కెట్‌లో) రూ.70కోట్లతో వేర్ హౌసింగ్ గోదాములు, రూ.11కోట్లతో ట్యాంకు బండ్‌గా వనపర్తి నల్లచెరువు సుందరీకరణ, రూ.20కోట్లతో ఆరు చెక్ డ్యాంలు, రూ.44కోట్లతో వనపర్తి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు, రూ.62కోట్లతో కొత్త కలెక్టరేట్, రూ.550 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, రూ.300కోట్లతో మిషన్ భగీరథ ప్రత్యేక పైప్‌లైన్, రూ.49కోట్లతో వనపర్తిలో రోడ్ల విస్తరణ, 34ఎకరాల్లో వేరుశనగ పరిశోధన కేంద్రం ఏర్పాటు, 23కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు, పెబ్బేరులో మత్స్య కళాశాల, రూ.4కోట్లతో జిల్లా కేంద్రంలో ఏకో పార్కు, గొర్రెల పునరుత్పత్తి కేంద్రం, 3000 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం, రూ.16కోట్లతో 180 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం, 10 డయాలసిస్ కేంద్రాలు, 71 రైతు వేదికలు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. అంతేకాకుండా వనపర్తి నియోజకవర్గంలో ప్రస్తుతం ఆసరా పథకం ద్వారా 17,108 మంది వృద్ధులు, 15,617 మంది వితంతువులు, 197 మంది చేనేత కార్మికులు, 215మంది గీతా కార్మికులు, 141 మంది బీడీ కార్మికులు, 1,515 మంది ఒంటరి మహిళలు, ముగ్గురు బోధకాల వ్యాధిగ్రస్తులు, 29మంది డయాల్సిస్ వ్యాధిగ్రస్తులు, 6,736 మంది వికలాంగులకు మొత్తం 41,561 మందికి పింఛన్లు ఇస్తున్నామన్నారు. 2014-15 నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో వివిధ రకాల పింఛన్ల రూపేణా రూ.559 కోట్ల 75 లక్షల 3వేలు ఇచ్చారన్నారు. అదే విధంగా రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీతోపాటు నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోలో కొత్తగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ సర్కారును ఆదరించాలని, వనపర్తి జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడ్డాకుల సంధ్య, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోదండం, గ్రామాధ్యక్షుడు గుండ్రాతి రాజేశ్ గౌడ్ నాయకులు మంద కోటీశ్వర్‌రెడ్డి, కొత్తరామారావు, శ్రీనివాస్‌రావు, శేఖర్, రవి, మునీంద్ర, బంగారయ్య తదితరులు ఉన్నారు.

గోపాల్ పేట బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

LAND FOR SALE

★ C.C. కుంట మండలం, లాల్‌కోట మరియు నెల్లికొండి మధ్యలో నెల్లికొండి శివార్, 100 ft BT Road (Bus Road) కు ఆనుకొని వున్న భూమి 2 ఎకరముల 18 గుంటల అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. బెటర్ ప్రాపర్టీ ఫర్ ఇన్వెస్ట్మెంట్. లొకేషన్ పంపబడును. ఓనర్ సెల్ : 9440075532.
NT-MBNR

WANTED

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794